# క్రిప్టోకోకల్ మెదడు వాపు వ్యాధి

## CRYPTOCOCOCAL MENINGITIS

Fact Sheet No. - 503

### క్రిప్టోకోకల్ మెదడువాపు వ్యాధి (మెనిం జయిటిస్) అనగా ఏమి?

క్రిప్టోకోకకల్ అనేది ఒక ఫంగస్. ఇది మట్టిలో ఉంటుంది. మనం శ్వాస పీల్చినప్పుడు దుమ్ము ద్వారా కాని పక్షుల రెట్టల వలన కాని మన శరీరంలో ప్రవేశిస్తుంది. ఇది ఒకరి నుండి మరికరికి వ్యాపించదు.

మెదడువాపు వ్యాధి క్రిప్టోకోకల్ అనే క్రిమి వలన సాధారణంగా వచ్చేవ్యాధి మెదడువాపు వ్యాధి మెదడులో లేదా వెన్నెముక లోపలి భాగంలో వచ్చే సంక్రమణ. దీని వలన కోమాలోనికి వెళ్ళారు మరియు చనిపోతారు. చర్మం మీద కాని లంగ్స్ మీద కాని లేక ఏ శరీర ఇతర భాగాల మీద అయినా ఈ క్రిప్టోకోకల్ క్రిమివలన ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉన్నది. సిడి4 సంఖ్య 100 కన్నా తక్కువ ఉన్నప్పుడు దీని వలన అపాయము ఎక్కువగా ఉంటుంది. (124 సమాచార పత్రం చూడవలెను). హెచ్.ఐ.వికి సంబంధించిన ఇతర అవకాశ వ్యాధులలో మెదడువాపు వ్యాధి ప్రమాదకరమైనది. డవలప్ అవుతున్న దేశాలలో ఇది ఎక్కువగా వస్తున్నది. ప్రతి సంవత్సరానికి 1 మిలియన్ కేసులు ఉంటున్నాయని ఈ మధ్య కాలంలో జరిగిన పరిశోధనలలో తేలింది.

మెదడువాపు వ్యాధికి మొదటి లక్షణం జ్వరం, బాగా అలసిపోవటం, మెడస్టిఫ్‌గా అవ్వటం, తలనొప్పి, వికారంగా ఉండటం, మరియు వాంతులు, చూపు గజిబిజిగా, మెరుపులుగా కనిపించటం వంటి లక్షణాలు నిదానంగా కన్పిస్తాయి.

హెచ్.ఐ.వి. వ్యాధి వలన లేదా మందుల వలన కూడా పైన సూచించిన వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి. కనుక రక్తపరీక్షల ద్వారా మెదడు వాపు వ్యాధిని నిర్ధారించుకొనవలెను. యాంటి రిట్రొవెల్ వైద్యం మొదలుపెట్టిన హెచ్.ఐ.వి రోగులో, క్రిప్టోకోకస్ క్రిములు ముందు నుండీ శరీరంలో ఉండి రోగ నిరోధక శక్తి మరల బలపడే సమయంలో ఈ వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి. (483 పత్రం చూడండి)

పరీక్షల కొరకు వెన్నుముకలోని రక్తంను ఉపయోగిస్తారు. వీపు మధ్య భాగంలో పిరుదలకి పైన సూది గుచ్చి వెన్నెముకలోని రక్తంను పరీక్ష కొరకు తీస్తారు. వెన్నెముక్కలోని రక్తం యొక్క వత్తిడిని కూడా గుర్తించుతారు. రక్తంలో వత్తిడి చాలా ఎక్కువగా ఉంటే వైద్యులు రక్తం తీసేటప్పుడు కొంత రక్తం వదిలేస్తారు. అప్పుడు పరీక్ష సరిగా ఉంటుంది మరియు సాధారణంగా నొప్పి కూడా తక్కువగా ఉంటుంది. అయినప్పటికి కొంత మందికి రక్తం తీసిన తరువాత కొన్ని రోజుల వరకు తలనొప్పి ఉంటుంది.

ఈ రక్తంలో క్రిప్టోకోకస్ కొరకు రెండు విధాలుగా పరీక్ష చేస్తారు. క్రిప్టోకోకస్ ఫంగస్ ద్వారా ఉత్పత్తి అయ్యే ఒకరకమైన పదార్థం కొరకు పరీక్షలు చేస్తారు. దీనిని 'సి.ఆర్.ఏ.జి' పరీక్ష అంటారు. వెన్నెముక నుండి తీసిన రక్తం శాంపిల్‌లో (పాచిలో పెరిగే మొక్క) క్రిప్టోకస్ ఫంగస్ పెరుగుతుందా చూడటాన్కి కల్చర్ పరీక్ష చేస్తారు. సి.ఆర్.ఎ.జి.

పరీక్షలో ఫలితం అదే రోజు తెలుస్తుంది. కల్చర్ పరీక్ష మంచి ఫలితం తెలియుటకు ఒక వారం కాని ఇంకా ఎక్కువ కాని సమయం పడుతుంది.

**మెదడువాపు వ్యాధికి చెయ్యవలసిన వైద్యం:** మెదడువాపు వ్యాధికి యాంటి ఫంగల్ మందులతో వైద్యం చేస్తారు. కొంత మంది వైద్యులు ఫ్లకనోజోల్ వాడతారు. (534 సమచార పత్రం చూడవలెను) ఇది మాత్రల రూపంలో లభిస్తుంది లేక (ఇన్‌ట్రావీనస్‌గా) నరములోపలికి ఇస్తారు. ఫ్లకనోజోల్ బాగా పని చేస్తుంది. మరియు సాధారణంగా దీనిని భరించటం కూడా తేలిక. ఫ్లకనజోల్ వాడలేని వారికి ఒక్కోక్క సారి ఇట్రాక్లనజోల్ కూడా ఇస్తారు. కొంతరు వైద్యులు దానికి సంబంధించిన యాంపోటెరిసిన్ బి మరియు ఫ్లసిటోసిన్ మాత్రలు ఇస్తారు.

యాంపోటరిసిన్ బి చాలా బలమైన మందు. ఇది సూది మందుగా ఇస్తారు లేక నరములోనికి నెమ్మదిగా ఇస్తారు. ఈ రెండు రకాల మందుల వలన ప్రమాదకరమైన అవకాశ వ్యాధులు కూడా వస్తాయి. ఈ అవకాశ వ్యాధులను తగ్గించే అందుకు అర్ధ గంట ముందు యాడ్‌విల్ లేక తిల్‌నాల్ మాత్ర వేసుకొన వలెను.

యాంపోటరిసిన్ కొత్తరకమైన మందు రూపంలో తయారు చేస్తున్నారు. ఈ మందును కొవ్వు బుడగలో ఉంచుతారు. మందు ఈ రూపంలో తీసుకోవటం వలన మందు వలన కలిగే ఇతర ప్రభావాలు తక్కువగా ఉంటాయి. క్రిప్టోకోకల్ మెదడు వాపు వ్యాధి వచ్చినవారిలో సగం మందిలో మరల తిరగపెడుతుంది. తిరిగి మరల వచ్చినవారు యాంటీపంగల్ మందులు దీర్ఘకాలం తీసుకుంటే తగ్గే అవకాశం ఉన్నది. అయినప్పటికి మెదడువాపు వ్యాధి మీద ఈ మధ్య కాలంలో జరిగిన పరిశోధనలలో సిడి4 సంఖ్య 100 కన్నా ఎక్కువ ఉన్న రోగులలో వ్యాధి తిరగబడిన సందర్భాలు లేవు.

వెన్నెముకలో ప్రవహించు రక్తంలో ఒత్తిడి రోజు రోజుకి తగ్గితే వారికి మెదడుకి కూడా వైద్యం చెయ్యాలి.

ఇంతకు ముందు క్రిప్టోకోకల్ వ్యాధి వచ్చి ఉన్నట్లయితే, యాంటీ రిట్రావైరల్ తెరఫీ మొదలు పెట్టినప్పుడు సమస్యలు రావచ్చును, కనుక ఎ.ఆర్.టీ వైద్యం మొదలుపెట్టే సమయంలో వైద్యుని సంప్రదించవలెను.

**ఏ వైద్యం మంచిది అని ఎలా నిర్ణయించుకోవాలి?**

మెదడువాపు వ్యాధి వచ్చినట్లయితే యాంటీ ఫంగల్ మందులు అయిన యాంపోటెరిసిన్ బి, ఫ్లూకనోజోల్ మరియు ఫ్లూసిటోసిన్ మందులు వాడాలి. యాంపోటోరిసిన్ బి, చాలా ఘాటు మందు, కిడ్నీ దెబ్బతినే ప్రమాదం ఉన్నది. దీని వలన మిగిలిన మందుల వలన ప్రమాదకరమైన అవకాశ వ్యాధులు రావు, కాని వాటి వలన కొంత మేరకు క్రిప్టోకోకస్‌ను తగ్గించే అవకాశం ఉన్నది.

మెదడువాపు వ్యాధి అని త్వరగా నిర్ణయించి నట్లైతే యాంపోటెరిసన్ బి వాడకుండా వైద్యం చెయ్యవచ్చు. సాధారణంగా ఏ వైద్యం ఇస్తున్నప్పటికీ ఫ్లూకనోజోల్ తోపాటు యాంపొటెరిసిన్ బి కూడా రెండ వారాలు ఇవ్వాలి. ఫ్లూకనజోల్ మాత్రం జీవితమంతా వాడవలసి ఉంటుంది. మరల తిరిగి మెదడు వాపువ్యాధి రాకుండా ఉండే దాని కొరకు.

**మెదడువాపు వ్యాధిని అరికట్టగలమా?**

సిడి4 సంఖ్య 50 కన్నా తక్కువగా ఉన్నప్పుడు ఫ్లూకోనాజోల్ మందు తీసుకోవటం ద్వారా దీనిని అరికట్ట వచ్చును. కాని చాలా మంది వైద్యులు దీనిని వాడటానికి ఇష్టపడరు.

1. ఫంగస్ వలన కలిగే అనేక వ్యాధులను సరి అయిన వైద్యం ద్వారా అరి కట్టవచ్చును.
2. ఫ్లూకనోజోల్ చాలా ఖరీదు అయిన మందు.
3. ఈ మందు దీర్ఘకాలం వాడటం వల్ల ఈస్ట్ సంక్రమణం వచ్చే అవకాశం వుంది.

ఇవి ఫ్లూకనోజోల్ మందులకు నయంకావు. ఈ వ్యాధులకు యాంపోటెరిసిన్ బి మందు మాత్రమే పనిచేస్తుంది.

**ముగింపు సమాచారం :** సిడి4 సంఖ్య 100 కన్నా తక్కువగా ఉన్న రోగులలో మెదడువాపు వ్యాధి ఎక్కువగా వస్తుంది. యాంటీఫంగల్ మందులు వాడుటం వలన ఈ వ్యాధిని అరికట్టవచ్చు కాని ఈ మందు ఎక్కువ ఖరీదు అని వాడరు మరియు ఈ మందుల వలన మందు నిరోధకతను చూపించే అనేక ఇతర ఈస్ట్ సంక్రమణాలు వస్తాయి. మెదడువాపు వ్యాధి వచ్చినప్పుడు ముందుగానే వైద్యం మొదలు పెట్టుట వలన ఎక్కువ పవర్ ఉన్న మందులను వాడవలసిన అవసరం రాదు. తలనొప్పి కాని మెడస్టిఫ్‌గా, చూపు మందగించుట వికారంగా ఉండుట, వాంతులు లాంటి లక్షణాలు కన్పించినప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించవలెను.

మెదడువాపు వ్యాధి వచ్చినప్పుడు దీర్ఘకాలం పాటు యాంటీ ఫంగల్ మందులు తీసుకుంటే మరల తిరగబడే అవకాశం ఉండదు.